# పలుశాస్త్రాల్లో దిట్ట పద్మజారాణి



డాక్టర్॥ ఈడ్పుగంటి పద్మజారాణి

Msc(Maths),MA(Telugu,sanskrit,)
M.ed,(BL);P.G.Dip(Enggvastu,Professional Counselling,
MCYT,MA,PhD(Jyothisham)

PADMAMUKHI JYOTHIR VAASTU NILAYAMU
H.NO. 2-2-1118/3/1,
BANK OF BARODA STREET
NEW NALLAKUNTA,
HYDERABAD -44.

**న్యూస్ కరస్పాండెంట్, హైదరాబాద్:**

ఆమె పలు శాస్త్రాల్లో ప్రవేశం పొంది ప్రావీణ్యత సంపాదించింది.కేవలం పురుష సమాజానికే పరిమితమైన జ్యోతిష్యశాస్త్రాన్ని అభ్యసించి డాక్టరేట్ పొంది రికార్డుసృష్టించింది. జ్యోతిష్యం శాస్త్రమని నిరూపించింది. గణిత, తెలుగు, సంస్కృతం, జ్యోతిష్యంలలో పి.జి చేసింది. ఈమాసం మహిళగా డా॥ఈడ్పుగంటి పద్మజారాణి ని పరిచయం చేస్తున్నాం.

మానవునిపై గ్రహాలప్రభావం ఉందని ఖగోళ శాస్త్రవేత్తలు ఏనాడో చెప్పారు. కాని వాటి దుష్ఫలితాలు ! సత్ఫఫలితాలు ఎమిటీ అన్న విషయం గురించి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్ర వేత్తలు నొక్కానించి చెప్పిన దాఖలాలు లేవు. కేవలం భారతీయ శాస్త్రవేత్తలు మాత్రమే. సమస్త కొటి జీవరాసి పై గ్రహాలప్రభావం వుందని క్రిమి కీటకాలనుండి మనిషివరకు ఈ ప్రభావం తప్పదని జ్యోతిష్య శాస్త్రం ద్వారా తెలియ జెప్పారు. భారతీయ ఇతిహాసాలు, ప్రభందాలు, పురాణాలు, చరిత్రలపట్ల విదేశీయులు ఆసక్తి కనబరిచినా జ్యోతిష్య శాస్త్రము, సంస్కృతీ సాంప్రదాయాలు ఆయుర్వేదం, నృత్యం, సంగీతం పట్ల అంత ఆసక్తి కనబరచలేకపోయారు. అది ఒకప్పటిమాట. ప్రస్థుతం పరిస్థితి భిన్నంగా వుంది. మన సాంప్రదాయాలు, అచారాలు, వ్యవహారాలు, వివిధరకాలశాస్త్రాలపట్ల విదేశీయులు చెవికోసుకుంటున్నారు. ఎందుకంటే అందులో దాగివున్న శాస్త్రీయత ప్రధానమైనది. ఈ ఉచ్ఛస్థితికి రావడానికి ఒకరు.. ఇద్దరు.. ముగ్గురు చేసిన కృషికాదు. ఎందరోమహాను బావులు ఆకలి, దప్పులు మరచి భారతీయ శాస్త్రాలపై పరిశోధనలు చేసి మానవాళికి ఉపయోగపడే విధంగా వాటిని తీర్చి ద్ది సర్వ విజ్ఞానాన్ని పది మందికి పంచారు. పామరులకు సైతం అర్ధమయ్యే విధంగా సరళంగా వివరించారు. దీంతో మన సనాతన విజ్ఞానం ఖండాంతరాలు దాటింది. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ శాస్త్రాలు ముందు వరుసలో స్థానం సంపాదించాయి. ఇలా కృషి చేస్తున్న వారిలో ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త డాక్టర్ ఈడ్పుగంటి పద్మజారాణి ఒకరు.